తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్

మెహిదీపట్నం : సీనియర్ నాయకుడు సంజయ్‌కి కేక్ తినిపిస్తున్న మాజీద్‌భాయ్

కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు మేరు యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారి ఆలయంలో పూజలు చేశారు.
- చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 17

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట ఎంవీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆవరణలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి దుస్తులు పంపిణీ చేశారు.
- చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 17

కాచిగూడ, ఫిబ్రవరి 17 : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా లింగంపల్లి పార్టీ కార్యాలయంలో 70 కిలోల కేక్ కట్ చేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

చిక్కడపల్లి : బాగ్‌లింగంపల్లిలో కల్యాణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

తెలంగాణ భవన్‌లో మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆటో డ్రైవర్‌లకు ఇన్సూరెన్స్ డబ్బుల చెక్కును అందించే కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్‌తో పాల్గొన్న ఎంపీలు రంజిత్‌రెడ్డి, కె. కేశవరావు, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మహమూద్‌అలీ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్
- అబిడ్స్, ఫిబ్రవరి 17



చీరెలు పంపిణీ చేసిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్ రాంనగర్‌లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎంఎన్ శ్రీనివాసరావు, వి.శ్రీనివాస్‌రెడ్డి

మెహిదీపట్నం : బీఆర్ఎస్ భవన్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, నాంపల్లి నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి ఆనంద్‌కుమార్ గౌడ్, అబ్దుల్‌కలీం, పవన్

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పుష్పా శ్రీకాంత్, నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. - అబిడ్స్, ఫిబ్రవరి 17

భోలక్‌పూర్‌లోని శ్రీ భవానీ శంకర్ ఆలయంలో పూజలు చేస్తున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు – కవాడిగూడ, ఫిబ్రవరి 17

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ గుడిమల్కాపూర్ మందులగూడలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న డివిజన్ అధ్యక్షులు చెన్నబత్తిని లక్ష్మీనారాయణ

కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ లక్ష్మీనగర్ రింగ్‌రోడ్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి మిత్ర కృష్ణ, రంగారెడ్డి, రాంరెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి తదితరులు – మెహిదీపట్నం ఫిబ్రవరి 17

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముత్యాల భాస్కర్ అధ్వర్యంలో కార్వాన్‌లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఠాకూర్ జీవన్ సింగ్, కోడూరు శ్రీధర్‌సాగర్ తదితరులు కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు.
- కార్వాన్, ఫిబ్రవరి 17

కాచిగూడ : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీషాయాదవ్

రాజీపడే ప్రసక్తే లేదు

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, ఫిబ్రవరి 17: కనీస అవసరాలైన మౌలిక వసతుల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. జమాల్‌బస్తీలో శనివారం రూ.24 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కాచిగూడ కార్పొటర్ ఉమా యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సునీల్‌బిడ్లాన్, రమేశ్‌యాదవ్, అధికారులు రఘు, సబిత, భావన, వెంకటేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, పాల్గొన్నారు.

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్‌బీఐ చౌరస్తా నుంచి విక్టోరియా కేఫ్ వరకు రూ.20.75 లక్షల వ్యయంతో చేపట్టిన మంచినీటి పైపులైన్ పనులను శనివారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ కార్పొరేటర్ పావనితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు మంచి నీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు ముఠా జయసింహ, జీఎం కార్తిక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణ మోహన్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ పాల్గొన్నారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి 17

జీవో 2012ను సవరించాలి

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల జీవో 2012ను తక్షణమే సవరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై .. విద్యుత్ సంస్థల డైరెక్టర్ల 65 సంవత్సరాలున్న వయోపరిమితిని 62 సంవత్సరాలకు కుదించారని, ప్రభుత్వం తక్షణమే సవరించాలని అన్నారు. కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్, బ్రహ్మేంద్రరావు, పి.యాదగిరి పాల్గొన్నారు. - కాచిగూడ, ఫిబ్రవరి 17

ప్రజాపాటకు నృత్య నీరాజనం

తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ప్రజాపాటకు నృత్య నీరాజనం' నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ హాజరై మాట్లాడారు. అనంతరం 300 మంది చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కె. సుజావతి, అనూహ్యారెడ్డి, చినుకు సంస్థ పి.ఎన్.మూర్తి పాల్గొన్నారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి17

అలరించిన స్వరాంజలి

గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకొని చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన స్వరాంజలి అలరించింది. గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని గాయనులు దీప్తి, జలజను సన్మానించారు. - ముషీరాబాద్, ఫిబ్రవరి 17

లాల్‌దర్వాజ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆధ్యాత్మిక వేత్త మాధవీలత హాజరై హైందవ సమాజంలో కుటుంబ వ్యవస్థ, సనాతన ధర్మంపై ప్రసంగించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ కార్యదర్శి అర్థం లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్త పాల్గొన్నారు.
- చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 17

కులగణనకు తీర్మానమే..

చట్టంతో పనిలేదు

మిఠాయి పంచుతున్న శ్రీనివాస్‌గౌడ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 17: అసెంబ్లీలో సమగ్ర కులగణన చేయడానికి ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను నెరవేర్చిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లా, నియోజకవర్గం, మండల కేంద్రాల్లో విజయోత్సవాలు నిర్వహించారు. అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో జ్యోతీబాపూలే విగ్రహం వద్ద సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ టి. బడేసాబ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి పాల్గొన్నారు.

తీర్మానం చేయడం చారిత్రాత్మకం

బీసీ కుల గణనతో పాటు సమగ్ర కుటుంబ సర్వేపై అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మకమని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్ అన్నారు. నాంపల్లిలో శనివారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన చేపడితే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. - అబిడ్స్, ఫిబ్రవరి 17

యువతి ఆత్మ హత్య

చిక్కడపల్లి,ఫిబ్రవరి17: యువతి ఆత్మ హత్య చేసుకున్న ఘటన చిక్కడపల్లి పరిధిలో జరిగింది. సీఐ సీతయ్య వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా పెద్ద ముప్పారానికి చెందిన శిరీష(24) గాంధీనగర్ జవహర్‌నగర్‌లోని ఎస్సార్ బాలికల హాస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంది. గ్రూప్-4 ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపానికి గురైన శిరీష శుక్రవారం రాత్రి హాస్టల్‌లో ఉరి వేసుకున్నది. కేసు దర్యాప్తులో ఉన్నది.

రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ - అంబర్‌పేట

అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి - అంబర్‌పేట, ఫిబ్రవరి 17



గోల్నాక డివిజన్ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్నాక క్యాంపు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలసి కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ కేక్‌కట్ చేశారు. – గోల్నాక, ఫిబ్రవరి 17

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నగేశ్ ముదిరాజ్ – చిక్కడపల్లి

బాగ్‌లింగంపల్లి వీఎస్‌టీ కార్మిక శాఖ పాఠశాలలో విద్యార్థులకు షూలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి, – చిక్కడపల్లి

సన్మానం

వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఐఏఎస్‌గా పదోన్నతి పొంది చీఫ్ రేషనింగ్ అధికారిగా నియమితులైన ఫణీంద్రరెడ్డిని వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రతినిధులు కలిసి సన్మానించారు. సంఘం అధ్యక్షుడు రావుల ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రహమత్‌అలీ, సహ అధ్యక్షుడు హరి ప్రసాద్,కోశాధికారి దేవులపల్లి శ్రీనివాస్‌రావు సీఆర్ఓ ఫణీంద్రరెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. - అబిడ్స్

ఇద్దరు చైన్ స్నాచర్ల అరెస్ట్.. పరారీలో మరొకరు

కవాడిగూడ, ఫిబ్రవరి 17: ఇద్దరు చైన్‌స్నాచర్లను రిమాండ్‌కు తరలించినట్లు గాంధీనగర్ పోలీసులు తెలిపారు. గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం. వరప్రసాద్ తెలిపిన ప్రకారం...అల్లం అనిరుధ్ (తుకారంగేట్), ఎస్. బాబుఅక్షయ్ (మల్కాజిగిరి) ఈ నెల 14న సాయంత్రం 4 : 30 గంటలకు కవాడిగూడలోని సీజీఓ టవర్స్ మలుపు వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తూ హోండా యాక్టీవాపై వెళ్లే వ్యక్తి నుంచి ఫోన్, మనీ పర్సు లాక్కొని మరో వ్యక్తికి ఇచ్చినట్లు తెలిపారు. శనివారం ఉదయం బన్సీలాల్‌పేట్ కమాన్‌లో వాహనాలను తనిఖీ చేస్తుండగా వారిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కేసులో మరొక నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

అగ్ని సోలార్ 11వ వార్షికోత్సవాలను మినర్వాగాండ్ హోటల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీజీఎంఎస్ రిటైర్డ్ డైరెక్టర్ జి. ప్రసాద్‌రావుతో సహా, గౌరవ అతిథులుగా రీఎనర్జీ ఇన్‌ప్రా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఏవీఎల్ రావు, బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ ఎన్ . రాంచదర్ పాల్గొని అగ్ని సోలార్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అగ్ని సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నేశ్వర్‌రావు, మేనేజ్‌మెంట్ విజన్ 2029 ప్రణాళికను ఆవిష్కరించారు. - రవీంద్రభారతి, ఫిబ్రవరి17

సీసీ కెమెరాల గోదాంలో అగ్ని ప్రమాదం

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి17 : కోఠి గుజరాతీ గల్లీలోని జేడీ ఎలక్ట్రానిక్స్ షాప్ గోదాంలో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. బేగంబజార్‌కు చెందిన అభిషేక్ అగర్వాల్ రెసిడెన్సియల్ బిల్డింగ్‌లోని మెదటి అంతస్తులో సీసీ కెమెరాలను నిల్వ చేశాడు. శనివారం 8:30 గంటలకు గోదాం నుంచి పొగలు రావడంతో అదే భవనంలో ఉంటున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ ప్రమాదంలో సీసీ కెమెరాలు కాలి పోయాయి.

హత్యాయత్నం కేసులో

నిందితుడి అరెస్టు

కార్వాన్, ఫిబ్రవరి 17: ఓ వ్యక్తిపై దాడిచేసిన నిందితుడిని గుడిమల్కాపూర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపిన ప్రకారం.. గురువారం రాత్రి రాంసింగ్‌పురలోని బీఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో విందు జరిగింది. కార్యక్రమానికి హాజరైన జియాగూడకు చెందిన సోను ఫంక్షన్ హాల్ సమీపంలో నిల్చున్నాడు. అటుగా వెళ్తున్న ఠాకూర్‌శంకర్‌సింగ్.. సోనుతో గొడవకు దిగి బీర్ బాటిల్‌తో పొడిచాడు. బాధితుడిని ఉస్మానియాకు తరలించారు. నిందితుడు శంకర్‌సింగ్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

పూల వ్యాపారి కిడ్నాప్‌కు యత్నం..

పూలవ్యాపారి కిడ్నాప్ యత్నాన్ని గుడిమల్కాపూర్ పోలీసులు భగ్నం చేశారు. ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపిన ప్రకారం.. ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లో కె. రాజు పూలవ్యాపారి. ఇతనికి కడప జిల్లా మైదుకూరుకు చెందిన బాలవెంకటరెడ్డి పూలను సరఫరా చ్తేస్తున్నాడు. రాజు రూ.1.5 లక్షలు బాకీ పడ్డాడు. డబ్బులు ఇవ్వక పోవడంతో చేవెళ్లకు చెందిన తన అనుచరులైన సురేందర్ పేరున్న ఇద్దరు, రాజుతో కలిపి ముగ్గురిని బాలవెంకట్‌రెడ్డి పంపగా వారు మార్కెట్‌కు వచ్చి కె. రాజును కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ముగ్గురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఏ-1 గా ఉన్న బాలవెంకట్‌రెడ్డి కోసం గాలిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF I ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURT AT : L.B.NAGAR

O.S. No. 831 of 2019

Between:
Mr. Nawab Shaik Abid Hussain and another ...Plaintiffs
And
Mr. S. Ram Mohan Reddy ...Defendant
To
S. Ram Mohan Reddy,
S/o. S. Krishna Reddy
R/o. H.No.3-4 -136/A, Barkatpura
Hyderabad, T.S.

Please take notice that the above plaintiffs have filed the above suit for Perpetual Injunction against you, and as You have evaded to receive the notices, the Hon'ble Court was pleased to directed to take out notice on You by way paper publication and posted the aforesaid Suit on 22-02-2024 for your appearance. That, you all are called upon to appear either in person or through Advocate on 22-02-2024 at 10.30 am in the aforesaid Court, failing which the matter will be heard and decided ex-parte in your absence.

(A per the orders of the court)

Sd/- M.A.BASITH, ADVOCATE
Office Chambers at : Flat No. 308, Sakina Complex
Mehdipatnam X Road,
Hyderabad.,T.S.
Cell: 9393300445